


# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 25 | జూన్ | 2023 | పేజీలు : 6


## అన్నయ్యగౌడ్ జాగ్రత్త... మీ అవినీతి చిట్టా బయటపెడుతాం

ముస్సిపల్‌గా తీర్మాణం చేసింది ఎవరు

ఉపాధిహామీ కూలీల పొట్ట కొట్టిన చరిత్ర నీది కాదా

కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన కౌన్సిలర్లు

4 లో

## కాకరకాయల మాలల అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాభవానీ అమ్మవారు




3 లో



- దాసరికి మైండ్ బ్లాక్!
- లెఫ్ట్ నుంచి జెడ్పీటీసీ లక్ష్మణ్
- రైట్ నుంచి కౌన్సిలర్లు తిరుగుబాటు

# సిట్టింగ్‌పై అసమ్మతి రౌండప్

పెద్దపల్లి, జూన్ 24(మనం ప్రతినిధి): పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై అసమ్మతి రోజు రోజుకు పెరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార పార్టీలో టికెట్ ఆశావహులు వారి బలాన్ని, బలగాన్ని పెంచుకునేందుకు విశ్వ ప్రయత్నాలు ప్రారంభించారు. జూలపల్లి జెడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ టికెట్ ప్రయత్నాలు ముమ్మరం చేయడం, పెద్దపల్లి మున్సిపాలిటిలో కౌన్సిలర్లు తిరుగుబాటు చేయడం. ఇటీవల మాజీ చైర్మన్ ఎల్ రాజయ్య బహిరంగంగానే ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయడం...దాసరి మనోహర్‌రెడ్డికి పెద్ద తలనొప్పిగా మారాయి. టీఆర్ఎస్ టికెట్ ప్రయత్నాలలో భాగంగా అధిష్టానం దృష్టి ఆకర్షించడానికి ఆశావాహులు ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాష్ట్రంలో 30కి పైగా స్థానాలలో టీఆర్ఎస్ కొత్త అభ్యర్థులను ప్రయోగిస్తుందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. పెద్దపల్లిలో సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఇటు చెరువు మట్టి, అటు మానేరు ఇసుక రవాణా వ్యవహారాలు చుట్టుకు పోతున్నాయి. ప్రతి పక్షాలు ఈరెండు అస్త్రాలను ప్రయోగిస్తూ సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరికి చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఈసమాచారాన్ని అంతా అధిష్టాన వర్గానికి చేరవేసే పనిలో టీఆర్ఎస్ నాయకులున్నారు. ఇక రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన పద్మశాలీలకు ఈసారి రెండు మూడు టికెట్లు కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జోరుగానే జరుగుతుండగా జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ టికెట్ ప్రయాణాలను మంత్రముగ్దుల్ని చేశాయి. అధిష్టానం దృష్టి ఆకర్షించడానికి కేసీఆర్ సేవా దళం పేరుతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టారు. పెళ్లిళ్లకు, పేరంటాలకు, అంత్య క్రియలకు, ఇలా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించడం రహస్యంగా కార్యకర్తలతో మంతనాలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం లక్ష్మణ్ ఇలా బిజీ బిజీగా అయిపోతున్నారు





మిగతా 2లో..

## మహిళలు, బాలికల రక్షణ కోసమే

# షీటీమ్‌లు: ఎస్సై రాజన్న



హుజురాబాద్ రూరల్, జూన్ 24 (మనం న్యూస్): సమాజంలో మహిళలు, బాలికలను దాడుల నుంచి రక్షణ కల్పించే ఉద్దేశంతోనే ప్రభుత్వం షీటీంలను ఏర్పాటు చేసిందని హుజురాబాద్ ఎస్సై రాజన్న తెలిపారు, శనివారం హుజురాబాద్ కేసీ క్యాంపులోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో సి టీంల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోకిరిల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి ఆగడాలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించే వారి ఆగడాలను అరికట్టేందుకు షీటీంలు పనిచేస్తాయన్నారు. ఆపదలో ఉన్న సమయంలో బాలికలు, మహిళలు, విద్యార్థినులు షీ టీం లకు నేరుగా ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డులు మొండయ్య, సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సిట్టింగ్‌పై

# అసమ్మతి రౌండప్

మొదటి పేజీ తరువాయి..

ఇక టీఆర్ఎస్ నుంచి ఆపార్టీ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి ఈసారి టికెట్ తనకేనన్న భీమాతో ఉన్నారు. ఈఇద్దరు వలన మనోహర్‌రెడ్డికి టికెట్ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రచారం జోరుగా పెద్దపల్లిలో జరుగుతుంది. ఇలా ఉంటే పట్టణంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు తిరుగుబాటు మొదలైంది. స్థానిక మున్సిపాలిటీని పూర్తిగా తన ఆదీనంలోకి రావాలంటే తన కోడలు మాత్రమే కుర్చిలో ఉంటే బాగుంటుందన్న దూరదృష్టితో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తన కోడలుమమతారెడ్డిని చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఇక అప్పటి నుండి కౌన్సిలర్లలో వ్యతిరేకత చోటు చేసుకుంది. పెద్దపల్లికి చెందిన 18,19 కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్ ఆయన తమ్ముడి భార్య సంధ్య ఆఇద్దరు ఇప్పుడు టీఆర్ఎస్‌కు వీడేందుకు సిద్ధమవుతున్నారు. వాళ్లు వెళ్లడమే కాకుండా అసంతృప్తితో ఉన్న ఎనిమిది మంది కౌన్సిలర్లను వెంట తీసుకెళ్లేందుకు సంప్రదింపులు నడుస్తున్నాయి. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇటీవల కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. కొంతమంది కోవర్టులుగా మారేందుకు పార్టీ వీడేందుకు ప్రయత్నిస్తున్నారని వారి వలన తనకేం నష్టం లేదంటూ..అయినా ఎలక్షన్ వరకు ఓపిక పడతానంటూ తర్వాత తన తడాఖా చూపుతానని హెచ్చరించారు. దీంతో అసెంబ్లీ ఎలక్షన్ల కంటే ముందే టీఆర్ఎస్‌నువీడి బీజేపీ లేదా కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పనిచేయాలనే సంకల్పంతో కౌన్సిలర్లు ఆలోచనలో మునిగిపోయారు. దీనికి పెద్దపల్లి కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ అసమ్మతి కౌన్సిలర్లకు నాయకత్వం వహిస్తూ రహస్యంగా కౌన్సిలర్లతో సమావేశమై పార్టీ మారే సమయం కోసం ప్రస్తుత రాజకీయ పరిణామాలు ఏపార్టీకి అనుకూలంగా ఉన్నాయన్న అంశంపైమిత్రులతో చర్చలు సాగుతున్నాయి. అయితే చాలామంది కాంగ్రెస్ పార్టీకి వెళ్లాల్సిందిగా సూచిస్తున్నారని ఆసమ్మతి కౌన్సిలర్ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి టికెట్ ఇస్తే ఓడిపోతారని తమ పార్టీలోనే ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పనిచేస్తామని ప్రకటించి సంచలనం సృష్టించారు. మాజీ మున్సిల్ చైర్మన్ ఎల్ఆర్ వాఖ్యానాలు, కౌన్సిలర్లు తిరుగుబాటు, జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ టికెట్ ప్రయత్నాలు ఇవన్ని సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి రాజకీయ భవిష్యత్తుపై బాగా ప్రభావం చూపిస్తున్నాయని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

చిగురుమామిడి, జూన్ 24 (మనం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూ, రాబోయే ఎన్నికలకు ప్రతి ఒక్క కార్యకర్త సమాయత్తం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చిగురు మామిడి మండల కేంద్రంలోని ముసుగు రాజిరెడ్డి స్మారక భవనంలో సిపిఐ మండల శాఖ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి చాడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ఆయా ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతో ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. పల్లె పల్లెకు, గడపగడపకు ప్రజల వద్దకు చేరువై, వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఐ పోటీ చేయనున్నట్లు చాడ ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా మాజీ కార్యదర్శి పొనగంటి కేదారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, కొయ్యడ సృజన్ కుమార్, గూడెం లక్ష్మి, ముద్రకొల రాజయ్య, బత్తుల బాబు, బోయిని అశోక్, కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి అందె చిన్నస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, సిపిఐ నాయకులు ఎలగందుల రాజయ్య, కంది రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎఐఎస్‌బి 73వ వార్షికోత్సవాల

# పోస్టర్ ఆవిష్కరణ




కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్): అఖిల భారత విద్యార్థి బ్లాక్ 73వ వార్షికోత్సవ పోస్టర్‌ను ఎఐఎస్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ శనివారం జిల్లా కేంద్రంలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ 1951 జూన్ 25న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడ్డ ఆలిండియా భారత విద్యార్థి బ్లాక్ నేతాజీ ఆలోచన విధానంతో సోషలిజం, శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తోందన్నారు. నేతాజీ కలలుగన్న భారతదేశ నిర్మాణం కోసం ఉద్యమిస్తూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్‌బి శ్రేణులు జూన్ 25వ తేదీన 73 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యాసంస్థలను సమస్యలకు నిలయంగా మార్చాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారం వైపు చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తుందని, తక్షణమే ఆ చర్యలను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అనేక హామీలు ఇచ్చిన బిఆర్ ఎస్ ప్రభుత్వం వాటిని అమలుపరచడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు విద్యా వ్యవస్థకే ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని వంశీధర్ రెడ్డి ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌బి సీనియర్ నాయకులు కోనవేణి బాలకిషన్, వంశీకృష్ణ, ఫార్వర్డ్ బ్లాక్ నేతలు ముత్యాల విజయ్ కుమార్, కురువెళ్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాస లలితామాత ఆలయంలో నేడు చండీ హవనం

## సుహాసినులచే లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం

## ఆలయ ఫౌండరీ చైర్‌పర్సన్ చెల్లం స్వరూప



జగిత్యాల, జూన్ 24 (మనం న్యూస్): జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో ఆదివారం నిర్వహించనున్న చండీ హవన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయ ట్రస్టీ ఫౌండరీ చైర్‌పర్సన్ చెల్లం స్వరూప సత్తయ్య ఒక ప్రకటనలో కోరారు. దేవాలయ వైదిక సలహాదారు, జ్యోతిష్య, వాస్తు శాస్త్ర పండితులు నంబి వేణుగోపాలాచార్య కౌశిక మంగళశాసనాలతో 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత ప్రతిష్ఠ కార్యక్రమం జరుపుకొని 108 రోజులకు చేరిన సందర్భంగా చండీ హవన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలనుండి గణపతి పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, సర్వతోభద్రమండల రచన, మహాకలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, చండీ హవనం, బలిహరణం, కుమారి పూజ, సుహాసిని పూజ, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహదాశీర్వచనం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు మాతలచే సామూహిక శ్రీ లలితా సహస్రనామ నామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిగుళ్ల విష్ణు శర్మ నిర్వహణలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమాల్లో ట్రస్టీ సభ్యులు, భక్తులు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని స్వరూప కోరారు.

# స్కూల్ బస్సు ఢీకొని ముగ్గురికి గాయాలు



హుజురాబాద్ రూరల్, జూన్ 24 (మనం న్యూస్): హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ శివారులో శనివారం ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయా లయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. హుజురాబాద్‌లోని ఏకశిల పాఠశా లకు చెందిన బస్సు ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొనడంతో రాంపూర్ కు చెందిన భైరవేణ లింగయ్య, ఆయన భార్య రజిత కుమారుడు రాజేషుకు గాయాలయ్యాయి. వెంటనే వారిని హుజు రాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహిచగా, రాజేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు.

## కాకరకాయల మాలల అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్)ః కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్స వాలలో భాగంగా శనివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారు కాకరకాయల మాలల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ఆలయ అర్చకులు విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారిని దర్శించుకున్న మహిళలు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటీ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన ముదిరాజ్‌లు



చిగురుమామిడి, జూన్ 24 (మనం న్యూస్)ః ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని నిరసిస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పెసరు రాజేశం ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ బండి అజయ్ ముది రాజు పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడడమే కాకుండా యావత్ ముది రాజు జాతి పట్ల పరుష వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి కునచ్చుల మహేందర్, గౌరవాధ్యక్షులు కాశ బోయిన నరసయ్య, యూత్ అధ్యక్షులు జక్కుల బాబు, సుందరగిరి దేవస్థానం చైర్మన్ గందె సంపత్, ఎంపిటిసి సభ్యులు మెడబోయిన తిరుపతి, సర్పంచ్‌లు జక్కుల రవి, సన్నిల వెంకటేష్, సొసైటీ అధ్యక్షులు చెరుకు సంజీవ్, గందె సంతోష్, చిరంజీవి,నారాయణ, జట్టి తిరుపతి, గూళ్ళ బాలయ్య,మహాసభ ఉపాధ్యక్షులు బరిగల సదానందం, ఉప సర్పంచ్ తోట సతీష్, పోగాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీకి యత్నం... పట్టుకున్న స్థానికులు

తిమ్మాపూర్, జూన్ 24 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఇద్దరు యువకులు చోరీకి యత్నించగా స్థానికులు పట్టుకున్నారు. శనివారం మధ్యాహ్నం ఇద్దరు యువకులు కారులో ఆలయ ఆవరణలోకి ప్రవేశించి దేవాలయానికి సంబంధించిన ఇనుప వస్తువులను దొంగిలించే ప్రయత్నం చేశారు. వెంటనే ఆలయ సిబ్బంది, స్థానికులు గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేయగా కారులో పారిపోతుండగా ఒకరిని పట్టుకున్నారు. మరో నిందితుడు పారిపోయాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి, పట్టుబడిన నిందితుడిని పోలీసులకు అప్పగించారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# టిడిపి హయాంలోనే చేనేత రంగ అభివృద్ధి

### టిడిపి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి దయాకర్ రావు



సిరిసిల్ల టౌన్, జూన్ 24 (మనం న్యూస్)ః తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియో జకవర్గ ఇంచార్జి అవునూరి దయాకర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో చే నేత విభాగం పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు కల్లపల్లి సంతోష్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన దయాకర్‌రావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు హయాంలో జనతా వస్త్రాల పంపిణీ చేపట్టి చేనేతను ప్రోత్సహించారని గుర్తు చేశారు. నారా చంద్రబాబు నాయుడు హయాంలో చేనేత రంగం అభివృద్ధి కోసం, ఇక్కడి కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేశారన్నారు. జిల్లాకో నేత బజార్ పెట్టి నేతన్నలకు జీవనోపాధి కల్పించిన ఘనత కూడా తెలుగుదేశం హయాంలోనే జరిగిందని పేర్కొన్నారు. అలాగే సిరి సిల్ల నేతన్నలకు ఆనాడు 50 శాతం కరెంటు సబ్సిడీని ఇచ్చిన ఘనత తెలు గుదేశం ప్రభుత్వానికే దక్కిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ చీరల పనులను పూర్తిస్థాయిలో ఇక్కడి చేనేత కార్మికులకు ఇవ్వకుండా పొరుగు రాష్ట్రాల నుంచి నాసిరకం చీరలను దిగుమతి చేసుకొని ఇక్కడి చేనేత కార్మికుల పొట్టలను కొడుతున్నారని దయాకర్‌రావు ఆరోపించారు. బతుకమ్మ చీరల విషయంలో ఆసాముల జేబులు నిండాయే తప్ప చేనేత కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల యూనిఫాములను ఇక్కడి కార్మికులకు అప్పగించకుండా చేనేత కార్మికులను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల పట్టణ టిడిపి అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇరుకుల్ల భాస్కర్, పార్లమెంట్ నాయకులు మాలోత్ సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 'ట్రినిటీ' మెగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన



కొత్తపల్లి, జూన్ 24 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా బొమ్మకల్ లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 22 బహుళ జాతి కంపెనీలు పాల్గొనగా, సుమారు 15వందల మంది విద్యార్థు లు హాజరయ్యారు. వివిధ కంపెనీలకు చెందిన హెచ్ఆర్‌లు ఎంపికకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్ పై మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ మెగా రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో 450 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక విద్యను అందించడంతోపాటు ఇలాంటి మెగా క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్‌లను ప్రతి ఏడాది తాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్ కోసం విచ్చేసిన కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్ర సింగ్, ఏవో రాధాకృష్ణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి గంగులతో లోపాయికారి ఒప్పందం లేదని... అమ్మవారి సమక్షంలో బండి సంజయ్ ప్రమాణం చేయాలి

### వేల కోట్ల ఆస్తులెలా వచ్చాయో తెలుపాలి
### కాంగ్రెస్ నేత మేనేని రోహిత్ రావు



కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్)ః మంత్రి గంగుల కమలాకర్‌కు తనకు మధ్య ఎలాంటి లోపాయికారి ఒప్పందం లేదని పేర్కొంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ మహాశక్తి దేవాలయంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్‌రావు సవాలు విసిరారు. గంగుల, బండి చీకటి ఒప్పందాలను బహిర్గతం చేస్తానని పేర్కొంటూ శనివారం నగరంలోని మహాశక్తి ఆలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించేందుకు వెళ్లేందుకు యత్నించిన ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేశారు. దీంతో ఆయన నివాసంలోని అమ్మవారి పటాన్ని తీసుకువచ్చి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉంటే గంగుల కమలాకర్ తో ఎలాంటి లోపాయికారి ఒప్పందం చేసుకోబోనని దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం రోహిత్‌రావు మాట్లాడుతూ బండి సంజయ్‌కుమార్ సచ్చీలుడే అయితే తనకు గంగులకు ఎలాంటి చీకటి ఒప్పందాలు లేవని పేర్కొంటూ ఆయన నెలకొల్పిన మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సాక్షిగా ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. వారిద్దరి మధ్య ఉన్న ఒప్పందం కారణంగానే ఎన్నో అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్న గంగుల కమలాకర్‌పై బండి సంజయ్ నోరు విప్పడం లేదని ఆరోపించారు. సాధారణ, మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చానని చెప్పుకునే బండి సంజయ్‌కి వేల కోట్ల ఆస్తులెలా వచ్చాయని ప్రశ్నించారు. గంగుల కమలాకర్ తో ఒప్పందం మూలంగానే ఆయన అవినీతి సంపాదనలో కూడా సంజయ్‌కి వాటా ఉందని ఆయన వహిస్తోన్న మౌనమే స్పష్టం చేస్తోందన్నారు. ఏది ఏమైనా గంగుల, బండిల మధ్య కుదిరిన చీకటి ఒప్పందాన్ని ప్రజలకు తెలియపరిచేలా ఉద్యమించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూ కమీషన్ల భాగోతంతో ప్రజల్ని మోసం చేస్తున్న వారి చీకటి రాజకీయాలను ప్రజలు గుర్తించాలని, ప్రజలు ప్రజాస్వామ్యం వైపు నడిచి నిజమైన నాయకున్ని ఎన్నుకోవాలని రోహిత్‌రావు పిలుపునిచ్చారు. అనంతరం రోహిత్ రావును పోలీసులు అరెస్టు చేశారు. దీనికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు పోలీసు వాహనాన్ని అడ్డుకొని రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు. వారిని తప్పించి రోహిత్ రావును పోలీసు శిక్షణ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా రోహిత్ రావు అనుచరులు రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర ఆందోళన చేపట్టారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలు

కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 13 ఓపెన్ చదరంగ పోటీలు కరీంనగర్ బైపాస్ రోడ్డులోని వి కన్వెన్షన్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా జడ్పీ సీఈవో ప్రియాంక కర్ణన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో చదరంగ పోటీలను రాష్ట్రస్థాయిలో ఘనంగా ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. నిర్వాహకులైన జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్లు కంకటి అనూప్ కుమార్ , కంకటి కనకయ్యలను అభినందించారు. చదరంగ క్రీడా ఆలోచన శక్తినిస్తుందని, ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని, ఈ నేపథ్యంలో తన పిల్లల్ని ఈ క్రీడలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఓడిపోతే కసి పెంచుకొని మళ్లీ గెలవడానికి ప్రయత్నించాలి తప్ప కుంగిపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో అతిపెద్ద చెస్ టోర్నమెంట్ నిర్వహించాలనేది తన కల అని, ఆ కల ఈరోజు నెరవేరినట్లు ఆనందం వ్యక్తం చేశారు. వందలాదిమంది విద్యార్థులు, తల్లిదండ్రులు చదరంగం క్రీడా దిశగా ఆసక్తి చూపడం తనకెంతో గర్వంగా ఉందని దీనికి సహకరించిన బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్, వికన్వెన్షన్, వెంకట్ ఫౌండేషన్, సిద్ధార్థ స్కూల్, మల్టీ బైట్, సురభి ట్రావెల్స్, కిడ్స్ మాల్ యాజమాన్యాలకు తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జీనియస్ చెస్ అకాడమీ ద్వారా కరీంనగర్ జిల్లా విద్యార్థులకు చదరంగం ఆట నేర్పించడం ద్వారా సేవలు అందించడం తనకెంతో ఆనందమని తెలిపారు. తెలంగాణ డెమోక్రటిక్ చెస్ డెవలప్‌మెంట్




కమిటీ సభ్యులు సమీర్, అమిత్ పాల్ సింగ్, కంది రవిలు మాట్లాడుతూ చదరంగం క్రీడ రాజుల కాలం నుంచి వస్తున్న క్రీడఅని, ఇది రాచక్రీడ అని అభివర్ణించారు. అనంతరం జడ్పిసిఓ ప్రియాంక కర్ణన్ మొదటి ఎత్తు వేసి ఈ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.అనిత, ఆర్బిటార్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పెద్దపల్లి ఎస్సై మహేందర్ యాదవ్




పెద్దపల్లి, జూన్ 24(మనం ప్రతినిధి): సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఎస్సై మహేందర్ యాదవ్ అన్నారు. మండలంలోని కనగర్తి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ యవత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సమస్యలుంటే డయల్ 100కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే తక్షణమే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స స్వప్న, ఎంపీటీసీ ఎడెల్లి శంకర్, పంచాయితీ కార్యదర్శి శ్రీలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, ప్లేట్ల పంపిణీ



శంకరపట్నం, జూన్ 24 (మనం న్యూస్): శంకరపట్నం మండలం తాడికల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం పుస్తకాలు, ప్లేట్లను పంపిణీ చేశారు. తాడికల్ గ్రామానికి చెందిన యువకులు హనుమండ్ల సాయి చరణ్, దుస్స సాగర్, దుస్స రాకేష్, తోట అజయ్, గూడూరు అజయ్ తేజ, సాయి ప్రేమ్, వంశీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి తో కలిసి విద్యార్థులకు పుస్తకాలు, ప్లేట్లను అందించారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు

### నాగదేవతల విగ్రహాల ప్రతిష్టాపన

చిగురుమామిడి, జూన్ 24 (మనం న్యూస్): షష్టి తిథిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు అత్యంత ప్రత్యేక పూజలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పంచామృత సహిత, అభిషేక పూజ కార్యక్రమాలను గురూజీ హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలో 20 నాగ దేవతల విగ్రహాలను వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రతిష్టించారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి హోమ కార్యక్రమాన్ని నిర్వహించి,అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, జనగాం, జమ్మికుంట,సిద్దిపేట్, కోహెడ, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కౌన్సిలర్ వాలా సుప్రజ నవీన్ రావు, అడ్వకేట్ రాజిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, భక్తులు, కొలుగూరి మోహన్ రెడ్డి, తేరాల అమర్, శివ, స్వామి, గణేష్, వేణు,



తదితరులు పాల్గొన్నారు.

# అన్నయ్యగౌడ్ జాగ్రత్త...మీ అవినీతి చిట్టా బయటపెడుతాం

### మున్సిపల్‌గా తీర్మాణం చేసింది ఎవరు

### ఉపాధిహామీ కూలీల పొట్ట కొట్టిన చరిత్ర నీది కాదా

### కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన కౌన్సిలర్లు

సుల్తానాబాద్,జూన్ 24 (మనం న్యూస్): అన్నయ్యగౌడ్ జాగ్రత్త.. మీ అవినీతి చిట్టా త్వరలో బయటపెడుతాం అంటూ సుల్తానాబాద్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలోని 10వ వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాబు రావు నివాసంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10వ వార్డులో జరిగిన గడప గడపక కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో అన్నయ్యగౌడ్ మాట్లాడి ని తీరును ప్రజలు ఏమాత్రం విశ్వసించరని కౌన్సిలర్లు ఆరోపించారు. గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు అవినీతి అక్రమాల చిల్లాను త్వరలో బయటపెడుతామని స్పష్టం చేశారు. సర్పంచిగా ఉన్న సమయంలో 31లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినప్పుడు ఎలా ప్రాదేయపడ్డావో



గతం మర్చిపోయావా అని వారు ప్రశ్నించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను చూసి సేవలు బాగున్నాయని ఇప్పుడు విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. ఓటమి పాలై నీవు ఏం మాట్లాడుతున్నావో నీకే అర్థం కాని పరిస్తితితులో ఉన్నావా అంటూ ఎద్దేవా చేశారు. కౌన్సిలర్‌గా ఓడిపోయినా నీవు సింగిల్ విండోడైరెక్టర్‌గా రెండు స్థానాలకు పోటి చేసినాకూడా మీకుటుంబాన్ని ప్రజలు విశ్వసించలేదని, ఓటమిపాలైన గాని నీప్రవర్తనలో మార్పు రాలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి 5కోట్ల నిధులు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ల అవతారమెత్తి నాసిరకం పనుల చేసి బిల్లులు తీసుకున్న సీసీ రోడ్లపై క్వాలిటీ కంట్రోల్ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లను తరిమికొడతానని మాట్లాడిన నిన్ను రానున్న రోజులలో ప్రజలే నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతకృష్ణ, కౌన్సిలర్లు పి.జ్ఞానేశ్వరీ గుణపతి, గొట్టం లక్ష్మీ, రేవల్లి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు గాజుల రాజమల్లు, పసిడ్ల సంపత్,గొట్టం మహేష్, రఫీక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు



తిమ్మాపూర్, జూన్ 24 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో శనివారం బొడ్రాయి ఉత్సవాలు, పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున మహి ళలు, గ్రామస్తులు పాల్గొని, డప్పు చప్పుళ్ళు, నృత్యాలు, ఆటపాటలతో సామూహికంగా ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ, జడ్పిటిసి లతో పాటు స్థానిక సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ తో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఇంటింటా బిజెపి



కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్): దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపడుతోన్న మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా శనివారం నగరంలోని 18వ డివిజన్ కాళోజీనగర్, అక్షయ నగర్‌లలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి నరేష్, 38వ బూత్ అధ్యక్షులు పింగిలి ప్రతాపరెడ్డి , మజీద్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో గడప గడపకు బిజెపి



శంకరపట్నం, జూన్ 24 (మనం న్యూస్): బిజెపి చేపడుతోన్న మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి గడ్డం నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి ,మండల నాయకులు దాసరపు నరేందర్, పెసరి అర్జున్,రాజేందర్,బిజిలి సారయ్య,అన్నాడి మహేందర్ రెడ్డి,పల్లె శివారెడ్డి ,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పనికిరాని గృహలక్ష్మి పథకం

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతోన్న గృహలక్ష్మి పథకం వల్ల నిరుపేదలకు ఏ మాత్రం జరుగదని, మళ్లీ ప్రజలను మోసం చేయడానికే కెసిఆర్ ఈ పథకాన్ని తీసుకువస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 లో ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ దాన్ని విస్మరించి, మళ్లీ 2018 లో మరొక సారి మోసం చేసి తరువాత అయిదు లక్షలు ఇస్తామని చెప్పి ఆహామీ కూడా నెరవేర్చకుండా ఇప్పుడు మళ్లీ ఎన్నికలు దగ్గరికొస్తున్నాయని గృహలక్ష్మి పథకం పేరుతో మళ్లీ మోసానికి తెరలేపిందన్నారు. స్థలం ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని అది కూడా మూడు విడతలు ఇస్తామని నిబంధనలు పెట్టారని,నగరంలో స్థలం ఉన్న వారు ఎందరుంటారనీ స్థలం కొనుక్కోవాలి అంటే లక్షలు వెచ్చించే స్థోమత ఎందరికి ఉంటుందనీ నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఇది నిరుపేదలకు పనికొచ్చే పథకం కాదన్నారు. కెటీఆర్ కేంద్ర మంత్రులను కలిస్తే బండి సంజయ్ కుమార్ రాజకీయ కోణంలో చూడద్దు అనడం విడ్డూరంగా ఉందన్నారు. కవితను అరెస్టు చేయనప్పుడే ప్రజలు బిఆర్ఎస్,బిజెపి ఒక్కటనే నిర్ణయానికి వచ్చారని ఎన్ని సంజాయిషీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిజెపికి ఓటు వేస్తే ఓటు మురిగిపోయినట్టే అని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎనిమిది వేల మంది విద్యుత్ వినియోగదారులకు సెక్యూరిటీ డిపాజిట్ పేరుమీద విద్యుత్ శాఖ నోటీసులు పంపిందని వినియోగ దారుల పై భారం మోపడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే రద్దు చేసుకోవాలని లేకపోతే ఆందోళనలు చేపడతాం అని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.దశాబ్ది ఉత్సవాలు అధికారులచే బలవంతంగా జరిపించారని ఏశాఖ అధికారులు,సిబ్బంది సంతోషంగా లేరని,జీతాలు పెన్షన్లు ఎప్పుడు పడతాయో అని ఎదురు చూసే పరిస్థితికి



ప్రభుత్వాన్ని దిగజార్చిన ఘనత కెసిఆర్ దే అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.కెటీఆర్ కరీంనగర్ పర్యటనలో అంతర్గత రోడ్లు బాగున్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కరీంనగర్ నగరం పైన పఠారం లోన లొటారం అన్న విషయం పాపం కెటీఆర్ కు తెలువదేమో అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్,బాలబద్రి శంకర్,జీడీ రమేష్,షబానా మహమ్మద్,ఎండి చాంద్ ,పోరండ్ల రమేష్,ముక్క భాస్కర్,ఊరడి లత,ముల్కల కవిత,ఎగ్గడి శారద,షేక్ శేహెన్ష,మహమ్మద్ భారీ,మామిడి సత్యనారాయణ రెడ్డి,కీర్తి కుమార్,శారద,మెతుకు కాంతయ్య,కాంపెల్లి కీర్తి కుమార్,కుంబాల రాజ్ కుమార్,ఎండి నదీమ్,హనీఫ్, అజ్మత్,కమల్,యోనా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇంటి స్థలాలను అందించాలని సిపిఎం ధర్నా



సిరిసిల్ల టౌన్, జూన్ 24 (మనం న్యూస్): అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయలు వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా నాయకులు సూరం పద్మ, నాయకులు మోర అజయ్, గోవిందు లక్ష్మణ్, ఎలిగేటి రాజశేఖర్, బెజీగామ్ సురేష్, మోర తిరుపతి, నల్ల బాలు, సత్యనారాయణ, కవిత, లావణ్య, స్వప్న, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్ర రాజు జన్మదిన వేడుకలు



కొత్తపల్లి, జూన్ 24 (మనం న్యూస్): కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు, ఆయన అభిమానులు పట్టణంలో వాడవాడలా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక అంగడి బజార్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు రుద్రరాజు హాజరై అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా




కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 24 (మనం న్యూస్): జివో 60 ప్రకారం వేతనాలు పెంచడంతో పాటు పెండింగ్‌లోఉన్న వేతనాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి 19 వేల రూపాయల వేతనం చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీ వారిగా పంచాయతీ సిబ్బందికి 15వేలు, బిల్ కలెక్టర్, స్కిల్ సిబ్బందికి 19వేల500 రూపాయల చొప్పున చెల్లించాలని, కారోవార్, బిల్ కలెక్టరులకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా అధ్యక్షులు రాచర్ల మల్లేశం, కోశాధికారి రవీందర్ రావు, నాయకులు సంగి మహేందర్, మహాకాళి కొమరయ్య, మొలుగూరి ప్రేమ కుమార్, ఎడ్లెల్లి సంపత్, జైపాల్, ఇమ్మడి రాజు, అల్లగొండ బాబు, బొజ్జ మదునమ్మ, కొత్తపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 26న లీగల్ లిటరసి క్యాంపు నిర్వహణ

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి హేమంత్‌కుమార్

పెద్దపల్లి, జూన్ 24(మనం ప్రతినిధి): ఈనెల 26న నిర్వహించు లీగల్ లీటరసి క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి హేమంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మథర్ థెరిస్సా కాలేజీ, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఈనెల 26న సాయంకాలం 5-15గంటలకు లీగల్ లీటరసి క్యాంపును ఏర్పాటు చేసామని, విద్యార్థులకు నాల్సా ద్వారా డ్రగ్స్ నిర్మూలన, బాధితులకు అందించే లీగల్ సేవలు, డ్రగ్స్ నిర్మూలనకు చేపట్టే చర్యలపై, లీగల్ సర్వీసేస్ సేవలపై అవగాహన ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థీనీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా అండ్ సేషన్స్ జడ్జి కం చైర్మన్ సర్వీసెస్ అథారిటి డి.హేమంత్ కుమార్ ఆప్రకటనలో తెలిపారు.

## పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన చాడ



ఇల్లంతకుంట, జూన్ 24 (మనం న్యూస్): రేపాక గ్రామానికి చెందిన కొదాని పోచయ్య ఇటీవల మృతి చెందగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామిలు శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు, బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి నిషాని రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై అవగాహనా సదస్సు



చిగురుమామిడి, జూన్ 24 (మనం న్యూస్): చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం మహిళా భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై సామల రాజేష్ మాట్లాడుతూ పిల్లలు బయటకు వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా ఇబ్బంది పెట్టినప్పుడు ఉపాధ్యాయులకు గాని, తల్లితండ్రులకి గాని తెలియజేయాలన్నారు. అలాగే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, విమెన్ సేఫ్టీ 181కు గానీ1091,అత్యవసర సేవల కోసం 100కు, చైల్డ్ సేఫ్టీకి 1098కి కాల్ చేయాలని సూచించారు. అసభ్య మెసేజ్ ల వలన, బస్సు స్టాప్ లో పోకిరీ ల వలన ఇబ్బంది కలిగితే వెంటనే సమాచారమందిస్తే బ్లూకోల్ట్ సిబ్బందిని పంపిస్తామని తెలిపారు. విద్యార్థులు స్కూల్ లో టీచర్స్ చెప్పినట్టు విని మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతుల విజ్ఞాన యాత్ర



తిమ్మాపూర్, జూన్24 (మనం న్యూస్): ఆయిల్ ఫామ్ విజ్ఞాన యాత్రలో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని సూమరు 50 మంది రైతులను శనివారం ఆశ్వరావుపేటకు తరలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు ఆశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించి, సాగులోని అన్ని విభాగాల గూర్చి అవగాహన కల్పించిన అనంతరం ఫ్యాక్టరీని సందర్శించారు.

### వ్యక్తిగత విమర్శలు మాని,

# అభివృద్ధిపై దృష్టి సారించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



హుజురాబాద్ రూరల్, జూన్ 24 (మనం న్యూస్): శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ ఒకరిపై ఒకరు పరస్పర, వ్యక్తిగత ఆరోపణలు చేసుకోవడం మానుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి హితవు పలికారు. ఇద్దరు నాయకులు నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించకుండా, వ్యక్తిగత స్వార్థంతో ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ నియోజవర్గ ప్రజల కనీస మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన ప్రజాప్రతినిధులే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం నియోజకవర్గ ప్రజల దౌర్భాగ్యమన్నారు.రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల మధ్య వ్యక్తిగత దూషణలు, పరస్పరం బురద జల్లుకోవడం, అందుకు తామేమి తక్కువ కాదన్నట్టు ఇరు పార్టీల ద్వితీయ శ్రేణి ప్రజా ప్రతినిధులు, నాయకులు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని హితవు పలికారు. దేశంలో, రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ ప్రజల ఆలోచనలు పక్కదారి పట్టించే విధంగా బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తుండడం విచారకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పటికీ కాలయాపన చేస్తోందని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి, ఏకకాలంలో రుణమాఫీ ఆచరణలో ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెప్పించి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని జన్ దన్ ఖాతాలను ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా అర్ధరూపాయి కూడా జమచేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టినప్పటికీ ఇంటి నిర్మాణానికి 3 లక్షల రూపాయలు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. పది లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలందరికీ వెంటనే పంపిణీ చేయాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. ఐక్య ప్రజా పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన పోరాట కార్యక్రమాలకు ప్రజానీకం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జోన్ కమిటీ కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, జోన్ కమిటీ సభ్యులు వడ్ల రాజు,కదిరే రమేష్ లు పాల్గొన్నారు.

## బిట్ సాట్-2023లో 'అల్ఫోర్స్' విద్యార్థుల ప్రతిభ




కరీంనగర్, జూన్ 24 (మనం న్యూస్): ఇటీవల నిర్వహించిన బిట్సాట్-2023 పరీక్షలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. కళాశాలలకు చెందిన యల్. సాయితేజ 243 మార్కులు, డి.శ్రీసదన్ 242, ఆర్.సుహాసిత 237, ఆర్.అభిఘ్న రెడ్డి 233, కె.సాయి సహస్ర 230, నిషాంత్ పార్వాల్ 228 మార్కులు, టి. అనుదీప్-225, కుష్ లాహోటి 219 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందించడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు అగ్రగామిగా ఉంటాయన్నారు. తాము అమలుపరుస్తున్న భోదన పద్ధతులు చాలా స్ఫూర్తిదాయకమన్నారు. పలు జాతీయ స్థాయి పరీక్షల్లో విజయపరంపరను కొనసాగిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పుష్పగుచ్ఛాలందించిన ఆయన, భవిష్యత్‌లో మరిన్ని సంచలనాత్మక ఫలితాలను నమోదు చేసి ఆదర్శనీయంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాచారంలో గడప గడపకు బిజెపి



ఇల్లంతకుంట, జూన్ 24 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో శనివారం బిజెపి మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగసముద్రల సంతోష్, దాచారం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ మోడీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం అజయ్ వర్మ మాట్లాడుతూ పార్టీలు, కులాలకు అతీతంగా మోడీ పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని స్పష్టంగా కనబడుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే మన నీళ్లు, మన నియమకాలు, మన నిధులు మనకు ఉంటాయి అని అనుకుంటే కల్వకుంట్ల కుటుంబం పూర్తిగా రాష్ట్రాన్ని దోచుకు తింటూ రాబందుల్లా తయారయ్యారని అన్నారు. 35 లక్షల నిరుద్యోగుల పక్షాన బండి సంజయ్ కొట్లాడుతున్నాడని, యువత, రైతులు, మహిళలు, అధికారులు, కార్మిక కర్షకులను అన్ని రంగాల వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న కెసిఆర్‌ను గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు బిజెపి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వచ్చి, బిఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయలేని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పెట్టె, బేడా సర్దుకునిపోయే విధంగా ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి చెప్యాల గంగాధర్, మండల అధ్యక్షులు సూదుల కిషన్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పొన్నం కృష్ణ, నాయకులు కుడుముల శ్రీహరి, కంచె మహేందర్, సూదుల కిషన్, ఎల్లేంకి శ్రీనివాస్, జాప శ్రీనివాస్ రెడ్డి, నరిగే మహేష్, మారావేణి తిరుపతి, రగూడ శ్రీనివాస్, మ్యాకల అజేయ్, రగూడ అంజయ్య, మారావేణి శ్రీశైలం, అంతటి వేణు, గొర్రె అఖిల్, దుర్మట్ల ప్రశాంత్, మామిడి శ్రీకాంత్, గడ్డం చింటూ తదితరులు పాల్గొన్నారు.